


## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం?

### కాలేజ్ భవనంపై నుంచి దూకిన విద్యార్థిని..తీవ్రగాయాలు

### - పిఇఎస్ నర్సింగ్ కాలేజ్‌లో ఘటన !!



గుడుపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త

కాలేజ్ భవనం పైఅంతస్తుల నుంచి కిందకు ఓ విద్యార్థిని దూకి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన గురువారం సాయంత్రం పిఇఎస్ నర్సింగ్ కళాశాలలో చోటు చేసుకుంది. ప్రాథమికంగా పిఇఎస్ వర్గాలు తెలిపిన సమాచారం మేరకు కుప్పం మున్సిపాలిటీ బేవనపల్లికి చెందిన పల్లవి నర్సింగ్ కాలేజ్‌లో ఫస్టియర్ చదువుతోంది. ఈమె గురువారం సాయంత్రం ఒక్కసారిగా భవనంపైకి వెళ్లి దూకేసిందన్నారు. దీంతో ఆమెకు తీవ్రగాయాలు కాగా హుటాహుటిన ఐసియుకు తరలించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎంఆర్ఐ స్కానింగ్ సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శరీరంలో కొన్నిభాగాలు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పద్మావతీ అమ్మవారికి గొడుగులు బహూకరణ

తిరుచానూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:



తిరుచానూరు పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం ఉదయం చెన్నై పట్టణ సంబంధిత దాత 8 గొడుగులను అమ్మవారి ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా తమిళ నాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా తిరు నింద్రవూరుకు చెందిన భాష్య కార్య కైంకర్య ట్రస్ట్ ఛైర్మన్ వెంపటి మాధవ నాయుడు తిరుచానూరు పద్మావతీ అమ్మవారి వాహన మండపంలో 8 గొడుగులను ఆలయ అధికారులకు అందజేశారు. ఈ గొడుగులను పద్మావతీ అమ్మవారి వాహన సేవల్లో ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రమేష్,ప్రసాద్ వాహన ఇన్స్పెక్టర్ సుభాస్కర్ పాల్గొన్నారు.

### హనుమంత వాహనంపై పట్టాభిరాముని అలంకారంలో

# మహాకీర్తి ప్రధాయిని

### కల్పవృక్ష వాహనంపై మురళీకృష్ణ అలంకారంలో తేజస్వరూపిణి




గురువారం ఉదయం కల్పవృక్ష వాహనంపై, రాత్రి హనుమంతవాహనంపై విహరిస్తున్న పద్మావతీదేవి



తిరుచానూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం రాత్రి హనుమంత వాహనంపై శ్రీపట్టాభిరాముని అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు అభయ మిచ్చారు. ఉదయం మురళీకృష్ణ అలంకారంలో తేజోమయి అయిన పద్మావతి అమ్మవారు కల్పవృక్ష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలుపు సహస్రనామార్చన నిత్య అర్చన నిర్వహించారు. తర్వాత అమ్మవారి ఉత్సవర్లను వాహన మండపంకు వేంచేపుచేసి మురళీ కృష్ణ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై కొలువుదీర్చారు. అనంతరం తిరుమాడ వీధులలో భజనలు కోలాటాల నడుమ తేజోమయి భక్తులను అనుగ్రహించారు. మధ్యాహ్నం ఆలయ ముఖమండపం వద్ద స్నపన తిరుమంజనం కన్నుల పండుగగా నిర్వహించారు. తర్వాత వాహనం మండపంకు అమ్మవారి ఉత్సవర్లను వేంచేపు చేసి వివిధ రకాల పుష్పాలు వజ్ర వైడూర్య మణి మాణిక్యాలతో స్వర్ణలంకార శోభి తురాలు అయినా పద్మావతి దేవిని పట్టాభిరాముడు అలంకారంలో హనుమంత వాహనంపై కొలువు తీర్చారు. అనంతరం భజనలు,కోలాటాలు నడుమ మహా కీర్తి ప్రధాయిని భక్తులను అనుగ్రహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈఓ అనిల్ కుమార్ సింగల్, జేఈఓ వీరబ్రహ్మం సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపర్డెంట్ రమేష్, ప్రసాద్, సీఐ సునీల్ కుమార్, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఎస్ఐ సాయినాథ్ ఆర్జిత ఇన్స్పెక్టర్ చలపతి, వాహనం ఇన్స్పెక్టర్ సుభాస్కర్, ప్రసాదం ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వద్దు.... పంచాయతీయే ముద్దు



### గ్రేటర్లో విలీనానికి వ్యతిరేకంగా 32 గ్రామ పంచాయతీలు ఏకవాక్యతీర్మాణం

### గ్రేటర్ తిరుపతికి మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

తిరుపతిరూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:

గ్రేటర్ తిరుపతి విస్తరణపై జిల్లాలో వేడి చర్చలు నడుస్తున్నాయి. ఒకవైపు మున్సిపల్ కౌన్సిల్ 'అభివృద్ధి కోసం గ్రేటర్ తప్పదు' అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తే...మరోవైపు గ్రామీణ ప్రాంతాలు మాత్రం 'గ్రేటర్ వద్దు....పంచాయతీ ముద్దు' అంటూ గట్టిగా వినిపిస్తున్నాయి. తిరుపతిరూరల్ మండలంలో వున్న 34 గ్రామ పంచాయతీలలో 32 గ్రామ పంచాయతీలు గ్రేటర్‌లో విలీనానికి తిరస్కరణ తీర్మానం చేసాయి. పంచాయతీలు ఎందుకు గ్రేటర్‌లో విలీనం చేయటానికి వ్యతిరేకిస్తున్నాయంటే...ఇంటి పన్నులు పెరుగుతాయని, రెగ్యులరైజేషన్ సమస్యలు, నీటి, డ్రైనేజ్ పన్నులు, గ్రామాల స్వయం పాలన కోల్పోవడం తదితర సమస్యలు గ్రామాల్లో ఆందోళనకు ప్రధాన కారణాలుగా ప్రజలు పేర్కొంటున్నారు. గ్రేటర్ తిరుపతిలో విలీనంపై తిరుపతిరూరల్ మండలంలోని 32 పంచాయతీలకు కలెక్టర్ ఈనెల 4న షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. ఆయా గ్రామ పంచాయతీలలో బోర్డు సమావేశం నిర్వహించి,, ప్రజాభిప్రాయాన్ని 10రోజుల్లో తెలియజేయాలని ఆదేశించిన సంగతి తెల్సిందే. మండలంలోని 2పంచాయతీలు మినహా మిగతా 32 గ్రామ పంచాయతీ విలీనానికి తిరస్కరణ అమోదాన్ని తెలిపాయి. గ్రామ పంచాయతీ సమావేశ 'విలీనం వద్దు' తీర్మానాలు వరుసగా అమోదం పొందుతున్నాయి. గ్రామ పంచాయతీ శాసనమే మా బలం...."గ్రేటర్ చేసి భారం మోపకండి" అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. సాయినగర్, న్యామంగళం పంచాయతీలు మాత్రమే గ్రేటర్‌లో విలీనానికి సుముఖత చూపాయి. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల తీర్మానాలు, కౌన్సిల్ నిర్ణయం...రెండూ పరస్పర విరుద్ధంగా ఉండటంతో కలెక్టర్‌కు త్వరలో సమగ్ర నివేదిక అందనున్నది. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే తుది నిర్ణయం ఉండనున్నది.

## ఇద్దరు డ్రైవర్లు ఆత్మహత్య

తిరుపతి,నవంబర్ 20ప్రభాతవార్త:



వేర్వేరు సంఘటనలతో ఇద్దరు ట్యాక్సీ డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం తిరుపతిలో చోటుచేసుకుంది. ఈస్ట్ పోలీసుల వివరాలతో.. తాతయ్యగుంటకట్టపై నివాసముంటున్న సాయిజ్యోతి భర్త ట్రావెల్స్ నడుపుకుంటున్నాడు. ట్రావెల్స్ నిర్వహణలో ఇబ్బందులు ఏర్పడంతో అప్పులు చేయడం, వాటిని తీర్చలేక గురువారం ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని శవపంచనామాకు రుయాకు తరలించారు. అతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అలాగే నెల్లూరుజిల్లా భట్టిప్రోలుకు చెందిన జీపు డ్రైవర్ నవీన్(30) లాడ్జి గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల భార్య మృతిచెందడంతో పిల్లలను సంరక్షణ చేయలేక గదిలో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులు యుద్ధం

### - డిఎస్పీ సాయినాథ్



చిత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:

కళాశాల విద్యార్థులు డ్రగ్స్ పై యుద్ధం చేసి వాటి వినియోగానికి దూరంగా వుండాలని చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ పిలుపునిచ్చారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో గురువారం వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులతో కెఎల్ యూనివర్సిటీ సారథ్యంలో డిఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సాయినాథ్ డ్రగ్స్ వినియోగం వల్ల శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా కలిగే దుష్పరిమాణాలను వివరించారు. డ్రగ్స్ శరీరంలోని మెదడు పనితీరును దెబ్బతీస్తాయని, జ్ఞాపకశక్తి, నిర్ణయశక్తి తగ్గిపోతుందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల ఒక వ్యక్తి మాత్రమే కాకుండా ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీస్తుందన్నారు. ఈ అలవాటు నేరాలకు దారితీసే అవకాశం వుంటుందని విద్యార్థులకు ఆయన హెచ్చరించారు. వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ మొబైల్‌ఫోన్లు, సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ల్లో ఒక్క క్లిక్ ద్వారా జీవితంలో పెద్ద ప్రమాదం సంభవించవచ్చునని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, నంబర్లు, పబ్లిక్ చేయకూడదన్నారు.

### పిల్లల భవిష్యత్తుకోసమే

# తల్లికి వందనం పథకం

### -సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

### - విలువల బడి కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం !!



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న నారాభువనేశ్వరి

కుప్పం, నవంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తు కోసమే సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారని దీన్ని తల్లి దండ్రులు సరిగ్గా వినియోగించాలని సిఎం చంద్ర బాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా గురువారం సామగుట్టపల్లి ప్రభుత్వ యుపి స్కూల్‌లో విలువల బడి కార్యక్రమంను ఆమె లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఈకార్యక్రమం చేపట్టిన లెనిన్‌ను అభినందించారు. పిల్లలకు చిన్నతనం నుంచే స ంస్కృతి, స ంప్రదాయాలు నేర్పించాల్సి ఉందన్నా రు. దీంతో పిల్లల జీవితాలు బాగుంటాయన్నారు. విలువలు లేని విద్య వృధా అని పేర్కొన్నారు. తల్లి దండ్రులు పిల్లలకు ఏం ఇష్టమో దాన్నే చదివించాలని సూచించారు.

**టెక్నాలజీని చెడుకోసం వినియోగించవద్దు**

టెక్నాలజీని చెడుకోసం వినియోగించరాదని నారా భువనేశ్వరి సూచించారు. పిల్లలకు అలవాటు చేసి వారి జీవితాలను నాశనం చేస్తుంటారన్నారు. సమాజంలో ప్రస్తుతం విలువలు దిగజారుతున్నాయన్నారు. పిల్లల కోసం తాను ఉన్నాననే ధైర్యం తల్లులు తప్పక ఇవ్వాలని నారా భువనేశ్వరి సూచించారు. పిల్లలకు ఏది అవసరమో తల్లికి తెలుస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయం విధిగా కేటాయించాలన్నారు. ప్రస్తుతం చాలా మంది ఇంట్లో టైమ్ లేదు అంటున్నారని ఇది మంచిది కాదన్నారు. పిల్లలతో తల్లిద ండ్రులు సమయం గడిపితే పిల్లలు సంతోషంగా ఉంటారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తి అనే బోర్డులుకన్పిస్తుండడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. ఈసందర్భంగా పిల్లలు అడిగిన ప్రశ్నలకు నారా భువనమ్మ సమాధానాలు ఇచ్చారు. అంతకుముందు పాఠశాలలో మొక్కను నాటారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో డిఐఎన్‌సి సెంటర్‌ను నారా భువనమ్మ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారా ం, ఎఎంసి ఛైర్మన్‌జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్‌ఛైర్మన్ సెల్వరాజ్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ ఎ ంపిపి డా॥ వెంకటేష్, స్థానిక నేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవదేవుని దర్శనానికి తిరుమలలో రాష్ట్రపతి ముర్ము

### -నేటి ఉదయం శ్రీవారి సేవకు



తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, చిత్రంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, వంగలపూడి అనిత




తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:

భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అత్యంత భద్రత నడుమ గురువారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. ఇక్కడ పద్మావతిఅతిథిగృహం వద్ద టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం ముర్ము పద్మావతిఅతిథిగృహంలో విశ్రాంతి తీసుకున్నారు. రాత్రికి తిరుమలలోనే బసచేస్తున్న ఆమె శుక్రవారం ఉదయం తొలుత శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు.

### పరశురామేశ్వరాలయం

# పునర్నిర్మాణానికి పరిశీలన

### పరశురామేశ్వరుని ఆలయంలో పురావస్తు డైరెక్టర్



శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 20 ప్రభాతవార్త

ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని ఆలయంలో గురువారం పురావస్తుశాఖ డైరెక్టర్ బీమా ఆజ్మీర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అతి పురాతనమైన ఆలయంలో వెలసిన స్వామి విగ్రహం మనిషి పురుషాంగాన్ని పోలి ఉంటుంది. గతంలో ఈ ఆలయంలో అగ్నిప్రమాదం జరిగింది. పురావస్తుశాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఆలయం శోభవర్ణనాతీతం.ఈ ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధం చేయాలని స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆభ్యర్థిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ ఆజ్మీర తన సహాచరులతో ఆలయ వాతావరణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారికి ఆలయ మాజీ ఛైర్మెన్ బత్తల గిరి నాయుడు, కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి లు వేదపండితులు వంశీ సారథ్యంలో స్వాగతం చెప్పారు.ఈ సందర్భంగా ఆజ్మీరతో మాజీ ఛైర్మెన్ గిరినాయుడు అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను వివరించారు. అయితే ఆజ్మీర ఈ ఆలయాన్ని అభివృద్ధికి పునర్నిర్మాణానికి పరిశీలించమని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.ఈ మేరకు తాము పరిశీలిస్తున్నామని వివరించారు. దర్శనం తరువాత వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు.

# మళ్లీ రంగినేనికే మార్కెటింగ్ కమిటీ పగ్గాలు



శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షుడు చెంచయ్యనాయుడు

శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెటింగ్ కమిటి పగ్గాలు మరోసారి రంగినేని చెంచయ్యనాయుడుకు వరించాయి. ఎన్నికల ముందు, తరువాత సుధీర్‌రెడ్డి వెన్నంటి నడుస్తున్న చెంచయ్యనాయుడుకు దేవస్థానం విషయంలో మొండిచేతులు ఎదురయ్యాయని భావించారు. కానీ తమను నమ్మిన, తమ వెంటనడుస్తున్న వారికి పదవుల విషయంలో మొదటి ప్రాధాన్యత అని చెబుతూనే ఉన్నారు.ఈ నేపథ్యంలోనే సుధీర్‌రెడ్డి తన అనుచరునికి అన్యాయం జరిగిందని అధిష్ఠానానికి మొరబెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్కెటింగ్ కమిటి పదవులు భర్తీ చేసినా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి మాత్రం భర్తీ చేయలేదు. ఆ పదవిని తన అనుచరుడు చెంచయ్యనాయుడుకు అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి పగ్గాలు చేజారటంతో ఎంఎల్ఏ తన అనుచరుని కోసం పార్టీ అధిష్టానం వద్ద పట్టుబట్టారు. ఒక దశలో జిల్లా అధ్యక్ష పదవి లేదా రాష్ట్రంలో ఏదైనా కార్పొరేషన్ పదవి అయినా ఇవ్వాలని కోరారు. ఎట్టకేలకు స్థానికంగా ఉన్న మార్కెటింగ్ కమిటి లో ప్రస్తుతానికి తాత్కాలికంగా అవకాశం కల్పించారు. అయితే ధర్మకర్తల మండలి పదవీకాలం రెండేళ్లు పూర్తి కాగానే మరో అవకాశంలో చెంచయ్యనాయుడును ఛైర్మెన్‌గా కూర్చొబెట్టాలన్నది ఎంఎల్ఏ ఆలోచన.

**బొజ్జల కుంటుంబానికి నమ్మినబంటు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గ రాజకీయాల్లో బొజ్జల కుటుంబానికి రంగినేని కుటుంబం నమ్మిన బంట్లుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో చెంచయ్యనాయుడు మామగారు రాంబాబు బొజ్జల గోపాల కృష్ణారెడ్డికి ముఖ్య అనుచరుడుగా వ్యవహారించారు. ఆయన ఆ కుటుంబానికి విధేయుడుగా ఉంటే దేవస్థానం ఇంజనీర్‌గా ఉంటూ రాజీనామ చేసినారు.తరువాత బొజ్జల పిఏగా పని చేసారు. ఆయన అల్లుడు రంగినేని చెంచయ్యనాయుడు మన్నవరం పంచాయతీలో తిరుగులేని నాయకుడుగా ఎదిగారు. ఆయన సతీమణిని సర్పంచ్ చేసారు. శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం పరిసరాల్లో పార్టీకి గట్టుపట్టు సాధించారు. తరం మారింది. ప్రస్తుతం బొజ్జల తనయుని రాజ్యం వచ్చింది. ఆయనకు నమ్మినబంటుగా రంగినేని చెంచయ్యనాయుడు ఉన్నారు. నిత్యం ఆయనతో ఉంటూ రాజకీయంగా సహాకరిస్తున్నారు.ఆయనకు ఏదో ఒక పదవి అవకాశం కల్పించాలనే లక్ష్యంతో ప్రస్తుతం మార్కెటింగ్ కమిటి అధ్యక్ష పదవిని అందించారు.

**నూతన కమిటి ఇదే:**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షుడుగా రంగినేని చెంచయ్యనాయుడును నియమిస్తూ ప్రభుత్వం గురువారం జిఓ ఆర్‌టి నెంబర్ 1006 తేది 20.11.2025న జారి చేసారు. ఒక సంవత్సర కాలానికి కమిటిని నియమించారు.ఈ కమిటిలో స్థానిక శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి గౌరవాధ్యక్షులుగా ఉంటారు. ఛైర్మెన్‌గా రంగినేని చెంచయ్యనాయుడు సభ్యులుగా ఎం.గంగిరెడ్డి, సామా అంకయ్య, కే.మాధవరెడ్డి, దాసరి చలపతి, ఎర్రి రమేష్, వై.చంద్రవతి,కె.భాగ్యలక్ష్మీ, ఏ.రేష్మా, గాలి భూలక్ష్మీ, కంద్రిగ జయకుమారి,ఎం.సునీత, ఎస్ మహమ్మద్ షఫీ, మందల యానాదయ్య, షేక్ హామీద,లు సభ్యులుగా ఉంటారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం



కుప్పం, నవంబర్ 20 ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు స్థానిక గ్రంథాలయంలో గురువారం బహుమతులు పంపిణీ చేశారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థడైరెక్టర్ మునస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కార్యక్రమాల సభ్యుడు గిరిధర్, ఎంఇఒ 2 రాజారాం, రాష్ట్ర కార్యదర్శి గోపినాథ్, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, నేతలు ఆర్‌ఆర్ రవి, మంజు, తదితరులు పాల్గొన్నారు.

## జంట ఏనుగులతో రైతుల్లో ఆందోళన

రామకుప్పం, నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని ననియాల, పచ్చారమాకులపల్లి గ్రామాల వద్ద జంట ఏనుగులు సంచరిస్తుండడంతో రైతులు ఆందోళనచెందుతున్నారు. వరిపంటను ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయి. ఏనుగులను అటవీ అధికారులు తరిమేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా అవి చోటు మారచ్చడం లేదు. శిక్షణ ఏనుగులు జయంత్, వినాయక్‌లను ఈ ప్రాంతంకు తీసుకొచ్చి జంట ఏనుగులను కట్టడి చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రజలనుంచి నారా భువనమ్మ వినతుల స్వీకరణ

శాంతిపురం, నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని కడపల్లి వద్ద గల తమ స్వగృహం వద్ద గురువారం ఉదయం సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రజలనుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలుపరిశీలించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. సాయంత్రం శాంతిపురం మండల తెదేపా మహిళా విభాగం నేతలు, డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులతో ముచ్చటించారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

వి.కోట, నవంబర్ 20 ప్రభాతవార్త



స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా టిడిపి మండలఅధ్యక్షుడు రాంబాబు ప్రసంగిస్తూ గ్రంథాలయాలను విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం బహుమతులు అందించారు. కార్యక్రమంలో నేతలు గౌస్ పీర్, కేశవరెడ్డి, హెచ్‌ఎంలు రమేష్, మంజుల, గ్రంథాలయ అధికారి మహ్మద్ వహాబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్వారీ యజమానుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం

వి.కోట, నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలో నిర్వహిస్తున్న వివిధ క్వారీ యజమానుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్టోన్ క్రషింగ్ యూనిట్ల నుంచి కంకర,జల్లి టిప్పర్లలో అధిక లోడ్డుతో వేస్తుండగా అవి తరచూ రోడ్లపై లేదా అటుగా వెళ్లే ప్రయాణికులపై పడుతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. తరచూ ప్రమాదాలు సైతం జరుగుతుంటాయి. వాహనాల నుంచి వచ్చే దుమ్ముతో ప్రజలు అసౌకర్యంకు గురవుతున్నారు. సరైన నిబంధనలు రవాణా సమయంలో పాటించకపోగా వేగంగా ఈ టిప్పర్లనునడుపుతున్నారనేఆరోపణలుఉన్నాయి.సంబంధితఅధికారులుస్పందించాలనిప్రజలు కోరుతున్నారు.

## వినికిడి సమస్యలున్న పిల్లలకు పరికరాలు పంపిణీ

శాంతిపురం, నవంబర్ 20 ప్రభాతవార్త

వినికిడి సమస్యలు ఉన్న పిల్లలకు గురువారం సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తమ స్వగృహం వద్ద పంపిణీ చేశారు. బాల్మార్ లారీ అండ్‌కో సంస్థ వారు సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. చిత్తూరు జిల్లాకు ఇరవై లక్షల విలువ చేసే పరికరాలు అందించడం పట్ల వారిని నారా భువనమ్మ అభినందించారు. ప్రతి ఒక్కరికీ ఉచిత మిషన్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఫౌండేషన్ ఛైర్మన్ రేగుల రామాంజనేయులు, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎన్టీఆర్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ రాజీవ్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి చౌడప్ప, పి4 కోఆర్డినేటర్ ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

## వ్యాఖ్యానమాల ద్వారా వివిధ శాస్త్రాల్లో ఉన్న జ్ఞానాన్ని సంపాదించుకోవాలి

తిరుపతి విద్య, నవంబర్ 20 ప్రభాత వార్త:



జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలోని రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియం నందు గురువారం ముఖ్యవక్త భూతపూర్వ కులపతి ప్రొ.హరేకృష్ణ శతపథి మాట్లాడుతూ వల్లభాచార్యుల శుద్ధాద్వైత వేదాంతంపైన వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వల్లభాచార్యులు మాయా ప్రపంచంలోని మనిషి జీవనానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉందని, ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఆ లక్ష్యాన్ని సాధించి,సమాజ హితంతో పాటు భగవత్ప్రాప్తి పొందాలని సూచించారు.అనంతరం సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ వ్యాఖ్యానాల ద్వారా విద్యార్థుల్లో జ్ఞానార్జనతో పాటు సృజనాత్మక శక్తి పెంపొందిస్తున్నట్లు తెలియజేశారు.ప్రతి ఒక్కరు కూడా వ్యాఖ్యానమాల ద్వారా వివిధ శాస్త్రాల్లో ఉన్న జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతదితర కోఆర్డినేటర్ న్యాయవిభాగ ఆచార్యులు ప్రొ.కె.విశ్వనాథ్, అడిషనల్ కోఆర్డినేటర్ అద్వైతవేదాంత విభాగ అధ్యాపకులు డా.శ్రీహరి శివరామ దాయగుడే వ్యవహరించి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల, సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ.సత్యనారాయణాచార్య, ప్రొ.లలితారాణి, ఫినాన్స్ ఆఫీసర్ ప్రొ.రాధా గోవింద త్రిపాఠి,ప్రొ.సి. రంగనాథన్, ప్రొ.జె.బి.చక్రవర్తి, డా.ఎ.చందూలాల్,వర్సిటీ విభిన్న విభాగాల అధ్యాపకులు,రీసెర్చ్ స్కాలర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మెకానిక్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

తిరుపతి విద్య, నవంబర్ 20 ప్రభాతవార్త:



శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలవారి సమావేశంలో భాగంగా గురువారం యూత్ హాస్టల్ లో మెకానిక్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పింకీ డెంటల్ కేర్ సెంటర్ బీడీఎస్ డాక్టర్ సోనియాసింగ్, నారాయణాద్రి హాస్పిటల్, అగర్వాల్ ఐ హాస్పిటల్, మోహన్ డయాబెటిస్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈసీజీ, షుగర్, బీపీ, థైరాయిడ్, కంటి వంటి పరీక్షలు నిర్వహించారు. 200 మంది మెకానిక్ లు వారి కుటుంబ సభలకు ఉచితంగా పరీక్షలు చేపట్టి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగృత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షుడు చందు, కార్యదర్శి విజయ హరిప్రసాద్, కోశాధికారి షఫీ, సహాయ కార్యదరిశ ఆనంద్, సభ్యులు జాకీర్, మునిరెడ్డి, నాగరాజు, మదు, విజయ్ పాల్గొన్నారు.

## మునిరాజాను సత్కరించిన మహిళలు

తొట్టంబేడు,నవంబర్ 20 ప్రభాతవార్త



తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడును గురువారం మండలానికి చెందిన మహిళా సంఘాలు సత్కరించారు.మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీకి సమన్వయం చేస్తూ నడపటంలో మునిరాజానాయుడు ఎంతో సమర్థవంతంగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో బొజ్జల కుటుంబానికి మద్దతుగా ఉంటూ కలసి నడచిన ఆయనకు తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్ష పదవిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అందించారు. గతంలో మునిరాజానాయుడు శ్రీకాళహస్తి కోఆపరేటివ్ పాలసరఫరా సంఘాధ్యక్షుడుగా సుమారు 10 సంవత్సరాల పాటు సమర్థవంతంగా పరిపాలిస్తూ పాడి పరిశ్రమాభివృద్ధికి ఎంతో సహాకరించారు.ఆయన గ్రామాల్లోని మహిళా పాడి రైతులను ఆదుకొనుటకుఎంతో కృషి చేసారు.ఈ నేపథ్యంలో ఆయన పార్టీ అధ్యక్ష పదవి చేపట్టడంతో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు రమావేది సారధ్యంలో మహిళా సంఘాలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మునిరాజానాయుడు వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. మండలంలో మహిళకు సంబంధించి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తేస్తే తాను ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని వివరించారు.

## మున్సిపల్ కార్యాలయం నుండి ప్లాస్టిక్ నిషేధం అమలు

– ఉద్యోగులకు స్టీల్ బాటిళ్ళు పంపిణీ చేసిన కమీషనర్ నరసింహప్రసాద్



**చిత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:** చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ నిషేధంను పక్కాగా అమలు చేయాలని, ఈ ప్రక్రియను మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి అమలుకు శ్రీకారం చుట్టాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ నిర్ణయించారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు, సిబ్బందికి మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ గురువారం స్టీల్ బాటిళ్ళను పంపిణీ చేశారు. స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2016 ప్రకారం నగర పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్, నిషేధిత ప్లాస్టిక్ నిషేధంను పక్కాగా అమలు చేయడంలో భాగంగా ఏఐఐఎల్‌ఎస్జీ సౌజన్యంతో మున్సిపల్ ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో ప్లాస్టిక్ నిషేధం అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి ప్లాస్టిక్ నిషేధంకు శ్రీకారం చుట్టాలని అందులో భాగంగా ఉద్యోగులు ప్లాస్టిక్ వినియోగంను గణనీయంగా తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ పర్యవేక్షణ కోసం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటైనట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రతినెలా జిల్లాలో జరుగుతున్న ప్లాస్టిక్ నియంత్రణ అమలు కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, ఎసిపి నాగేంద్ర, డిఇ రమణ, టిపిఓ శుభప్రభ, ఏఐఐఎల్‌ఎస్జీ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, నగరపాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి



**గుడిపాల, నవంబర్ 20 ప్రభాతవార్త:** రెవెన్యూ సంబంధిత సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తహసిల్దారు శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని పాపసముద్రం గ్రామ సచివాలయంలో గురువారం తహసిల్దారు శ్రీనివాసులు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ భూసమస్యలు, ఎల్పీఎం సమస్యలను తహసిల్దారు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తహసిల్దారు మాట్లాడుతూ రీ–సర్వే ద్వారా రైతులకు కలుగుతున్న సమస్యలు, జాయింట్ ఎల్పీఎం ఖాతాలు కలిగి వుండటం వల్ల అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు జమ కావడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు జాయింట్ ఎల్పీఎం ఖాతాల సమస్యలు వున్న రైతులు పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకుంటే సత్వరం పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపినాథ్, విఆర్‌ఓ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఖాజీలు నియామకం

**చిత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:** చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని పలు మసీదులకు సంబంధించి ముగ్గురు ఖాజీలను రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించింది. చిత్తూరు నగరానికి చెందిన ఇలియాజ్ షరీఫ్, ముఫ్తీ సమీయుల్లా, షబ్బీర్ మౌలానాలను ప్రభుత్వం ఖాజీలుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. కొత్తగా నియమితులైన ఖాజీలు పదేళ్ళ పాటు చిత్తూరు నియోజకవర్గ ఖాజీలుగా పదవికాలంలో వుండనున్నారు.

## నేడు మార్కెట్ యార్డులో మ్యాంగో క్లస్టర్ వర్క్‌షాప్

**చిత్తూరుహెల్త్, నవంబర్ 20 ప్రభాతవార్త:** రైతు ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శుక్రవారం మ్యాంగో క్లస్టర్ వర్క్‌షాప్ నిర్వమిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధరం, ఆనందనాయుడులు ఓ ప్రకటనలో తెలిపారు. నేషనల్ హార్టికల్చర్ బోర్డు, రాష్ట్ర ఉద్యాన శాఖ పర్యవేక్షణలో చిత్తూరు మ్యాంగో క్లస్టర్ ఏర్పాటు లక్ష్యాలు, అవసరాలు, విధి విధానాలను ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి వివరించనున్నాట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఔత్సాహిక రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, రైతులు వర్క్‌షాప్‌కు హాజరు కావవాలని వారు కోరారు.

## తులసీనాయుడు, పుష్పలను సత్కరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్



***చిత్తూరుహెల్త్, నవంబర్ 20 ప్రభాతవార్త:*** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు తులసీనాథం నాయుడు, పుష్పలను కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం సత్కరించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం తులసీనాథం నాయుడు, పుష్పలు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా తులసీనాథనాయుడు, పుష్పలు తెలుగు భాషకు చేస్తున్న సేవలు గుర్తించి 2 లక్షల పుస్తకాలను ఉచితంగా పంచిపెట్టడంతో కలెక్టర్ వీరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, యుగంధర్‌బాబు, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులతోనే ఆత్మహత్యాయత్నం

చిత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:

జిడినెల్లూరు మండలం ముక్కళత్తూరు గ్రామ పంచాయతీ నాశంపల్లి గ్రామంకు చెందిన నరసింహులుపై ఇద్దరు మీడియా ప్రతినిధులు బెదిరించడంతోనే ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడని జిడినెల్లూరు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసంతి తెలిపారు. నాశంపల్లి గ్రామంకు చెందిన నరసింహులు అదే గ్రామంకు చెందిన గజేంద్ర వద్ద రూ.1.75 లక్షలు వడ్డీకి అప్పు తీసుకుని ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తూ వచ్చాడు. ఈ క్రమంలో అప్పు మొత్తం చెల్లించకపోవడంతో గజేంద్ర ఈ నెల 15వ తేదీ రాత్రి 9 గంటలకు నరసింహులుకు చెందిన రెండు ఆవులు, ఒక దూడను గజేంద్ర బలవంతంగా తీసుకెళ్ళి తన ఇంటి వద్ద కట్టివేశాడు. దీనిపై నరసింహులు జిడినెల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు స్పందించి గజేంద్ర నుండి ఆవులను తీసి నరసింహులుకు అప్పగించారు. ఆపై బుధవారం పోలీస్ స్టేషన్‌లో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరుగడంతో రెండు నెలల్లో గజేంద్రకు చెల్లించాల్సిన మొత్తం చెల్లించడానికి నరసింహులు అంగీకరించాడు. ఈ పరిస్థితుల్లో గజేంద్రతో కలిసి ఇద్దరు మీడియా విలేకరులు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నరసింహులును పిలిపించి చెల్లించాల్సిన డబ్బులు ఇప్పుడే చెల్లించాలని బెదిరించినట్లు తెలిసింది. దీంతో మనస్థాపంకు గురైన నరసింహులు ఇంటికి వెళ్ళి ముందుగా తీసి పెట్టుకుని వున్న విషంను సేవించాడు. కడుపు మంట ఎక్కువ కావడంతో ఈ విషయంను నరసింహులు భార్యకు తెలపగా ఆమె పొరుగు వారి సహాయంతో నరసింహులును చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరసింహులు వద్దకు పోలీసులు వెళ్ళి విచారించగా గజేంద్రతో పాటు ఇద్దరు మీడియా విలేకరులు తనను బెదిరించినట్లు దీంతో మనస్థాపం చెంది తాను విషం తాగినట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఈ విషయంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసంతి పేర్కొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

రొంపిచర్ల, నవంబర్ 20, ప్రభాతవార్త:



రొంపిచర్ల మండలం చెంచంరెడ్డిగారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 11 కెవి సబ్‌స్టేషన్ గురు వారం ప్రారంభించారు. ఈ సబ్ స్టేషన్ వలన 24 గంటలు విద్యుత్తును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. టౌన్ ఫీల్డర్ వలె త్రీఫేస్ విద్యుత్తును గ్రామ ప్రజలకు కూడా నిరంతర విద్యుత్ సౌకర్యం కలుగుతుంది. ఈ సబ్ స్టేషన్ నిర్మించడం వల్లలో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా ఉంటుందని ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ దేవలపల్లి చంగల్ రెడ్డి రఘునాథ, చంద్రగిరి మనోజ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాంప్రసాద్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, మస్తాన్ లైన్ మెన్ రెడ్డప్ప, సైట్ కాంట్రాక్టర్ రామ్ శివారెడ్డి, సైట్ ఇంజనీర్ సుశాంత్ కుమార్ పాల్గొన్నారు.

## 23న సదుంల్లో వికలాంగులు, వృద్ధులు ప్రత్యేక వైద్య శిబిరం



కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23వ తేదీ ఆదివారం వికలాంగులు వృద్ధ పౌరుల కోసం సహాయక పరికరాలు గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పులిచెర్ల ఎంపీడీవో రాజశేఖర్ బాబు తెలిపారు. ఈ శిబిరంలో వికలాంగులకు వృద్ధులకు కావలసిన పరికరాలు అందజేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు, వైద్య సర్టిఫికెట్, యు డి ఐ డి కార్డు, రేషన్ కార్డ్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 4, రెండు ఫోన్ నెంబర్లు తీసుకురావాలని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## స్వచ్ఛకుప్పంలో విద్యార్థుల పాత్ర అమోఘం

కుప్పం, నవంబర్ 20 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు పిలుపుమేరకు స్వచ్ఛకుప్పం సాధనలో విద్యార్థులు ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింట్‌ట్రస్టీ నారా భువనమ్మ పేర్కొన్నారు.స్వచ్ఛఅవార్డులు సాధించిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యా ర్థులను తమ స్వగృహంలో నారా భువనమ్మ అభి.నందించారు. విద్యార్థుల చేతిలోనే దేశభ విష్యత్తు ఉందని అలాంటి బంగారు భవిష్యత్తుకు ఉత్తమబాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బిఎం దయానిధి పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## బిజెపి సీమ ఇన్చార్జిని కలిసిన నాయకులు



***పుంగనూరు, నవంబర్ 20 ప్రభాతవార్త*** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇన్చార్జి సన్నారెడ్డి దయాకర్ రెడ్డిని గురువారం పట్టణ బీజేపీ అధ్యక్షుడు జగదీష్ రాజు చిత్తూరులో కలిశారు. పార్టీ వ్యవహారాల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన దయాకర్ రెడ్డిని జిల్లా సభ్యుడు పెద్దమఠం బాబు, చౌడేపల్లి మండల అధ్యక్షుడు మనోహర్,సోమల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విశ్వనాథ్ నాయుడులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థాగత ఎన్నికలపై చర్చించినట్లు తెలిపారు.

## పార్థివలింగ పూజతో పునీతులైన జనం



పుంగనూరు రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని నగిరి వీధిలో గల శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా గురువారం పార్థివ లింగ పూజ భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకాలు నిర్వహించి, రుద్ర, పురుష సుక్తాల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్థివ లింగాలకు పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనెలతో అభిషేకాలు చేసి శివనామ స్మరణలో పునీతులయ్యారు.ఈ సందర్భంగా పార్థివ లింగ పూజ విశిష్టతను పురోహితులు వివరించారు. పవిత్రమైన పుట్ట మట్టితో రూపొందించిన పార్థివ లింగానికి చేసిన పూజ శివునికి అత్యంత ప్రీతికరమై పాప విమోచనం, ఆయురారోగ్యాలు, కుటుంబ శాంతి, ఐశ్వర్యం కలుగజేస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయని. పాలు, పెరుగు, తేనెతో చేసే అభిషేకం భక్తుని మనోకాంక్షలు నెరవేర్చే శక్తి కలిగినదిగా పురాణాలు పేర్కొన్నాయని వివరించారు. పూజాది అనంతరం ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు దీపారాధన చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఉపాధి కల్పనే లక్ష్యం

– సావిత్రమ్మ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్



***చిత్తూరురూరల్, నవంబరు 20 ప్రభాతవార్త:*** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే తమ లక్ష్యమని ఎన్‌పి సావిత్రమ్మ ప్రభుత్వమహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.మనోహర్ పేర్కొన్నారు. గురువారం కళాశాలలో హోసూరులోని టాటా ఎలక్ట్రానిక్స్, తిరుపతిలోని చాతుర్య ఎంఐఎం కంపెనీలు నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందనీ, 152మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 140మంది ఎంపికయ్యారనీ అందులో 10మంది పురుష అభ్యర్థులు, మిగిలిన 130మందీ సావిత్రమ్మ కళాశాల విద్యార్థినులు కావడం ఆనందదాయకమని కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.ఎస్. షమ్స్‌అక్తర్ తెలిపారు. ప్రతి సంవత్సరం కళాశాలలో నిర్వహించే జాబ్‌మేళాకు విశేషస్పందన లభిస్తోందని, తమ కళాశాల నుంచి ప్రతి విద్యార్థిని తమ ప్రతిభకు తగిన ఉద్యోగంతోనే బయటకు వెళతారని ఆమె తెలిపారు. అలాగే ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ షమ్స్‌అక్తర్, వైస్ ప్రిన్సిపాల్ డా.జి ఉషారాణి, జెకెసి కోఆర్డినేటర్ డా.బి. తిరుకుమార్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వఖాజీలు

***చిత్తూరురూరల్, నవంబరు 20 ప్రభాతవార్త:*** ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌ను నూతనంగా నియమితులైన ప్రభుత్వఖాజీలు మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా చిత్తూరు నియోజకవర్గానికి ముగ్గురు నూతర ఖాజీలను నియమించడం హర్షనీయమని పేర్కొంటూ ముస్లిం మతపెద్దలు, నాయకులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఖాజీలకు నియామక ఉత్తర్వులను అందజేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు కాలేషా, సీనియర్ నాయకులు అత్తుభాయ్, ఇతర నాయకులు, మతపెద్దలు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**చిత్తూరురూరల్, నవంబరు 20 ప్రభాతవార్త:** యువత, విద్యార్థులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. గురువారం విజయం డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో వుంటాయని, యువత సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల ఆశయాలను, తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ, ఉపగ్రందాలయ అధికారి గజేంద్ర, ఎస్ఐ నాగసౌజన్య, తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, లయన్స్‌క్లబ్ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## కుటుంబ సాధికారత సమితి సభ్యులు కీలకం : రాష్ట్రఛేర్మన్

**చౌడేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



తేదేపాలో కుటుంబ సాధికారత సమితి సభ్యులే కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్ర పాల ఏకిరల కార్పోరేషన్ ఛేర్మన్, చౌడేపల్లి సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు నాగేశ్వర్‌నాయుడు అన్నారు. మండలంలోని పలు పంచాయతీల్లో గురువారం తేదేపా సంస్థాగత ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. రాష్ట్రంలోనే పుంగనూరు నియోజకవర్గానికి అధిష్టానం ప్రాముఖ్యత ఇచ్చిందన్నారు. నేరుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు పుంగనూరుపై దృష్టి సారించారన్నారు. పార్టీకోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సంస్థాగత ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కమిటీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆమినిగుంట పంచాయతీ కమిటీ అధ్యక్షుడుగా శంకర, పరికిదొనకు చెంగల్‌రాయుడు, గడ్డంవారిపల్లికి మునివెంకటప్ప, పెద్దకొండామర్రికి సుభహాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. చౌడేపల్లి, వెంగళపల్లిల్లో జరగాల్సిన ఎన్నికలను వాయిదా వేసారు. మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి), పుంగనూరు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, సింగిల్‌విండో ఛేర్మన్ హరిరాయల్, సీనియర్ నాయకులు ఆవుల రామచంద్రయ్య, బోయకొండ సుబ్బు, పూల చంద్రమౌళి, వేలూరు సుబ్రమణ్యం, ఆయా పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నివేశస్థలాలకు యాజమాన్య హక్కు కల్పించడానికే స్వామిత్వ సర్వే

**చౌడేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో గ్రామకంఠాలను సర్వే చేసి నివేశస్థ లాలకు



యాజమాన్య హక్కులు కల్పించడమే స్వామిత్వ సర్వే ముఖ్య వుద్ధేశ్యమని ఎంపిడిఓ లీలా మాధవి, ఇఓఆర్డీ కృష్ణవేణిలన్నారు. మండలంలోని పెద్దకొండామర్రి, ఆమినిగుంట, వెంగళపల్లి పంచాయతీ కేంద్రాల్లో స్వామిత్వ సర్వేపై సభలు నిర్వహించారు. రెవిన్యూ, పంచాయతీ అధికారులు సంయుక్తంగా సర్వే చేస్తారన్నారు. గ్రామకంఠాల్లో నివేశాలు ఏర్పాటు చేసుకొన్న వారికి ఇళ్ళ కొలతలు, సరిహద్దులు నిర్ణయిస్తారన్నారు. గ్రామ సభల్లో ఆయా లబ్దిదారులకు 9వ సమాచార పత్రమందిస్తామనీ, సరిచూసుకోవాల్సిన అవసరముందన్నారు. అనంతరం స్వామిత్వ సర్వే ముఖ్య వుద్ధేశ్యాన్ని వివరించారు. తేదేపా నాయకుడు పూల చంద్రమౌళి, కార్యదర్శి లీలావతి, పంచాయతీలోని ప్రజలు పాల్గొన్నారు.

## పుస్తక పఠనమే శ్రేయోదాయకం : సోమశేఖర్

చౌడేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



పుస్తక పఠనమే శ్రేయోదాయకమని గ్రంథాలయా ధికారి సోమశేఖర్ అన్నారు. గ్రంథాలయల 58వ జాతీయ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆఖరు రోజున స్థానిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ గ్రంథాయాలపై అవగాహన, సామూహిక స్వీయ పఠనము, వారోత్సవాల ముగింపు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మొబైల్ ఫోన్‌ల వాడకం పెట్రేగుతున్న ప్రస్తుత సమాజంలో అనర్థాలు అధికంగా వున్నాయన్నారు. పుస్తక పఠనంతో సకల లాభాలున్నాయన్నారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో గెలుపుపొందిన వారికి ప్రోత్సహక బహుమతులందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ ఉద్యోగి మృతి: పలువురి సంతాపం

శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని నిత్యాన్నదాన పథకంలో పనిచేస్తున్న రాజశేఖర్ ఆనారోగ్యంతో గురువారం తుది శ్వాసవిడిచారు. దేవస్థానం స్టోర్స్‌లో కాంటాక్టు ఉద్యోగిగా బాధ్యతా యుతంగా విధులు నిర్వహించే ఉద్యోగి రాజశేఖర్ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ వైద్యం తీసుకుంటున్నారు. దీనికి తోడు పచ్చకామెర్లు అధికం కావటంతో కోలుకోలేని స్థితికి చేరుకున్నారు.ఆయన గురువారం మరణిం చినట్లు ఆలయ ఉద్యోగ సంఘ నాయకుడు నరసింహామూర్తి తెలిపారు.ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆతని కుటుంబాన్ని ఆదుకొనుటకు సహకరించాలని అలాగే దేవాదాయశాఖ ఆతని కుటుంబానికి జీవనోపాధి కల్పించాలని కోరారు.

## యువకుడు బలవన్మరణం

శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త



పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో సత్యసాయి మందిరానికి సమీపంలో నివాసముంటున్న బాలాజి(30) గురువారం ఉదయం తన నివాసంలో ఉరేసుకొని మృతి చెందటాన్ని గుర్తించిన ఇరుగుపొరుగు వారు శ్రీకాళహస్తి టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. సిఐ ప్రకాష్‌కుమార్ వెంటనే తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. ఆయన అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాలాజి చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు.కొంత కాలం క్రితం తండ్రి చనిపోగా గత ఏడాది తల్లి మృతి చెందింది.దాంతో మానసిక వేదనతో జీవితం గడుపుతున్న బాలాజి వత్తిడికి గురై మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని అనుమానిస్తున్నట్లు వివరించారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రకాష్ వివరించారు.

## చిన్నారుల్లో ప్రతిభ వెలికి తీయటానికే గ్రంథాలయ వారోత్సవాలు

తొట్టంబేడు, నవంబర్ 20 ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాలు చిన్నారుల్లోని ప్రతిభా పాటవాలను వెలికి తీయటానికి ఎంతో ఉపయోగపడు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సురేంద్రనాధన అన్నారు. గురువారం గ్రంధాలయంలో అధికారి హరికృష్ణ సారథ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్బంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. అలాగే చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించి విజేతలను ప్రకటించారు.విజేతలకు మండల అభివృద్ది అధికారి పి.సురేంద్రనాథ్ బహుమతులు అందించారతు. ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు సరస్వతి నిలయాలన్నారు. ఇక్కడ ప్రతి పుస్తకం దొరుకుతుందన్నారు. నేటి యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సభ్యత్వం అందించి ప్రతి రోజూ పుస్తక పఠనంపై దృష్టి సారించుటకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమాల్లో గర్ల్స హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యం.జయసుధ మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## బాలుకు సింగపూర్ అవకాశం

తొట్టంబేడు, నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని దిగువ సాంబయ్యపాలెం ఫౌండేషన్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కయ్యూరి బాలసుబ్రమణ్యంకు ఎస్‌సిఇఆర్‌టి తరఫున విదేశాల్లో విద్యావిధానాన్ని అధ్యయనం చేయటానికి సింగపూర్ పంపుతున్నట్లు గురువారం సమాచారం అందింది. ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్న కయ్యూరి బాల సుబ్రమణ్యం చిన్నారులకు ఆట పాటలతో చదువును నేర్పుతున్నారు.వత్తిడి లేని చదువుతో నోబ్యాగ్‌డే సందర్భంగా చిన్నారులకు వివిధ చేతి కళలను నేర్పుతున్నారు.ఈ నేపధ్యంలో ఆయనకు రాష్ట్ర పరిశోధనా మండలి విదేశీ అవకాశం కల్పించింది.ఈ మేరకు విద్యాభవన్ విజయవాడ నుంచి సమాచారం అందించారు.ఈ నెల 27 నుంచి డిసెంబర్ 2 వరకు సింగపూర్‌లో పాఠశాలలను సందర్శించి అక్కడి విద్యావిధానాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని ఆదేశించారు.ఆయనను గురువారం మండలంలోని ఉపాధ్యాయులు,సంఘాలు సత్కరించారు.

## సూచిక బోర్డులను ఏర్పాటు చేయండి:

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



గుడిమల్లం ఆలయానికి సంబంధించిన సూచిక బోర్డులను తిరుపతి,రేణిగుంట, విమానాశ్రయం నుంచి ఏర్పాటు చేయాలని గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్యకు వినతి పత్రం అందించారు.ఏర్పేడు మండలంలోని గుడిమల్లం ఆలయం చారిత్రక ప్రసిద్ది చెందిన ఆలయం ఇక్కడ వెలసిన పరశురామేశ్వరుడు మహిమా న్వితులు. ఇటీవల ఇక్కడకు రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ వెంకటేశ్వర్లు నిధులు రూ.2.3కోట్లు నిధులు మంజూరు చేసారని, అలాగే నగరపాలక సంస్థ బోర్డులు ఏర్పాటుకు అనుమతించాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కమిషనర్‌కు స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందించారు.

## బివిపురం పంచాయతీలో లోపించిన పారిశుద్ధ్యం

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని మారుమూల ఉన్న బివిపురం పంచాయతీలో పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. చినుకు పడితే వీధులు చిత్తడౌతున్నాయని బురద మయంగా మారుతున్నాయని వివరించారు. పంచాయతీలో పర్యవేక్షణ కొరవడటంతో వీధి కొళాయిల వద్ద అపరిశుభ్రంగా మారి మురికి కూపంగా మారిందని గ్రామస్తులు వివరించారు.దాంతో గ్రామంలోని ప్రజలు ఆనారోగ్యంతో బాధ పడుతున్నట్లు వివరించారు. ప్రణాళిక నిధులు వస్తున్నా అభివృద్ది అంతంత మాత్రంగా మారిందని జనం వాపోతున్నారు.మండల అభివృద్ది అధికారులు కార్యాలయాలకే పరిమితమౌతున్నారని, గ్రామాల్లో జనం బాధలు సమస్యలు పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.

## కోటి సంతకాల సేకరణ

శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర వైకాపా నాయకుని పిలుపు మేరకు వైద్యకళాశాలల ప్రైవేటు పరం చేయటాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలకు పిలుపు నిచ్చారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తిలో మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మండల పార్టీ సారథ్యంలో బాధ్యతలు అప్పగించారు.ఈ నేపధ్యంలో గురు వారం శ్రీకాళహస్తికి చెందిన మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మెన్ సారథ్యంలో శ్రీకాళహస్తిలోని మైనారిటిలు నివాసముంటున్న ప్రాంతాల్లో సంతకాల సేకరణ కార్యక్రమాలను చేపట్టారు. నాడు జగన్మోహన్‌రెడ్డి కళాశాలలకు అనుమతిస్తే దానిని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రైవేటు మేనేజ్‌మెంట్లకు అప్పగిస్తూ నిరుపేదలకు వైద్యవిద్యను దూరం చేయటాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకణ కార్యక్రమాలను చేపట్టినట్లు సిరాజ్ వివరించారు.ఈ కార్యక్రమాల్లో మీర్జాన్ సాహెబ్, షేక్ కరీముల్లా, ఆసిఫ్ ఇలియాస్, జఫ్రుల్లా,లాల్‌బాషాలు పాల్గొన్నారు.

## పెద్దప్రేగు కాన్సర్ పై అవగాహనా కార్యక్రమం

తిరుపతి విద్య, నవంబర్ 20 ప్రభాత వార్త:



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్య యన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.డి. ఉమా దేవి అగ్గిచేను పల్లి,వెదురుకుప్పం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు స్వయం సహాయక సంఘ మహిళలకు మరియు గ్రామస్థులకు పెద్ద ప్రేగు కాన్సర్ పై అవగా హన కార్యక్రమాన్ని వ తేదీన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. ఉమాదేవి మాట్లాడుతూ పెద్దప్రేగు కాన్సర్ గురించి మాట్లా డుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన చెందుతున్న ఆరోగ్య సమస్య అని ఇది మన దైనందిన జీవితంలో ఆచరించే ఆహారపు అలవాట్ల మంచివిగా లేనప్పుడు వస్తుందని,ఈవ్యాధి సంకేతాలు,వ్యాధి రావడానికి గల కారణాలు,లక్షణాలు,వ్యాధి యొక్క వివిధ దశలు,ముందు జాగ్రత్త చర్యలు,వ్యాధి వచ్చినప్పుడు డాక్టర్ని సంప్రదించి వైద్యం చేయించుకొని నివారించు కోవచ్చని తెలియజేస్తూ ఈ విషయాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఉందని సూచించారు.కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ యమ్.ఇంద్రాణి స్వయం సహాయక సంఘ మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్టపతి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత...

రేణిగుంట నవంబర్ 20 ప్రభాతవార్త..

భారత రాష్టపతి ద్రౌపతి ముర్ము పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర రూరల్ సీఐ మంజునాథరెడ్డి తమ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుచానూరు వరకు రేడిగుంట సబ్ డివిజన్ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా పోలీసులు బలగాలను మొహరింపజేశారు. రాష్టపతి కాన్వాయ్ ప్రయాణించే సమయం నందు ఇతర సాధారణ వాహనాలను పూర్తిగా నిషేధించారు. ఆ ప్రాంతంలో ప్రవేశం లేకుండా కట్టుదిట్టం చేశారు. భద్రతను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రేణిగుంట పట్టణంలోని అన్ని లాడ్జీలను, హోటళ్లను తనిఖీలు చేశారు. అక్కడున్న రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధార్ కార్డులు లేకుండా ఎవరికి రూములు కేటాయించవద్దని యాజమాన్యాన్ని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో రాష్ట్రపతి పర్యటించే మార్గంలో అదనపు బలగాలతో పెట్రోలింగ్ నిర్వహించారు. తూములు, కల్వర్టులు, జంక్షన్ల వద్ద బాంబు, డాగ్ స్క్వాడ్లతో తనిఖీలు చేశారు.

## లక్కీస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్యాస్ స్టౌవ్‌లు పంపిణీ

కేవీబీపురం, నవంబరు 20 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలంలోని కళత్తూరు దళితవాడలో లక్కీస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు గ్యాస్ స్టౌవ్‌లను సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళత్తూరులో వరద బాధితుల ప్రతి ఇంటికి వెళ్లివారికి భరోసా కల్పిస్తూ గ్యాస్ స్టౌవ్‌లను లక్కీస్ చారిటబుల్ ట్రస్టు వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహయాదవ్, కేవీబీ పురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రామాంజులనాయుడు, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, జిల్లా రైతు అధ్యక్షుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి, మునికుమార్, వెంకటేష్, రాయల్ పీపుల్ ఫ్రంట్ అధ్యక్షుడు రవి కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి కేజీబీవీ విద్యార్థిని

కేవీబీ పురం, నవంబరు 20 ప్రభాతవార్త:

బీఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన అండర్-14 కబడ్డీ జిల్లా ఎంపిక పోటీల్లో కేవీబీ పురం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 9వ తరగతి విద్యార్థిని ఏ.ఫిలోమినా అద్భుత ప్రతిభ, అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించిన జిల్లాను ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య తెలిపారు. విద్యార్థిని ప్రతిభను వెలికి తీసి, రాష్ట్ర స్థాయి పోటీలకు సన్నద్ధం చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు పి.సతి సావిత్రి పాత్రను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఫిలోమినా రాష్ట్రస్థాయిలో మరింత కీర్తి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

పుత్తూరు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త:



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుత్తూరు శాఖాగ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవంబరు 14 నుంచి 20 తేదీ వరకు జరిగిన వ్యాస రచన, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహిం చిన గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి మీనాకుమారి, ప్రధానోపా ధ్యాయులు శశికళ, బాలికల హైస్కూలు ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, ఉపాధ్యాయులు చెంచులక్ష్మి, దేవిబాల, వెంకటేశయ్య, రాజశేఖర్, ఏకాంబరరెడ్డి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది సుజాత పాల్గొన్నారు.

## రామమూర్తిరెడ్డి మృతికి విజయబాబు నివాళి



పుత్తూరు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపాలిటీ మిట్టపల్లూరుకు చెందిన రామమూర్తిరెడ్డి మృతదేహానికి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఆలపాకంలో బాలల హక్కుల వారోత్సవాలు

విజయపురం, నవంబరు 20 ప్రభాతవార్త:



మండలంలోని ఆలపాకంలో గురువారం బాలల హక్కుల వారోత్సవం నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు సమావేశం నిర్వహించి బాలల హక్కులు, విధుల గురించి వివరించారు. నవంబరు 20 వరకు వారోత్సవాలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరి, ఉపాధ్యాయులు భాగ్యరాజ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ కుమారి, శాంతి, అజంత, ఎలిజిబిత్, ఏఎన్‌ఎం సావిత్రి, మహిళా పోలీసు సెల్వి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు....

రేణిగుంట నవంబర్ 20 ప్రభాతవార్త



నేటి బాలలే రేపటి పౌరులని వారి హక్కులకు భంగం కలిగించకుండా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లితండ్రులు గురువులపై ఉందని ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు అన్నారు. రేణిగుంట మండలం ఆర్ మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల ముగింపు బుధవారం ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. విద్యార్థులకు వారం రోజులపాటు అవగాహన ర్యాలీలు, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు, గోడప్రతుల ప్రదర్శన లతోపాటు బాల్యవివాహం, బాల కార్మిక వ్యవస్థ, చిన్నారుల అక్రమ రవాణా, విద్యాహక్కు, భద్రత తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించామని ప్రగతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ నారాయణ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ హైమావతి, వన్ స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ రోజా రమణి, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## బాలల హక్కులను ఉల్లంఘించడం నేరం

రేణిగుంట నవంబర్ 20 ప్రభాతవార్త..



బాలల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడం చట్టరీత్యా నేరమని ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ డాక్టర్ మర్ధాల రవిబాబు అన్నారు. రేణిగుంట మండలం గుత్తి వారి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ మానవ హక్కులు సామాజిక అభివృద్ధి జనాభా విద్య విభాగం, ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలలకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. డాక్టర్ రవి బాబు మాట్లాడుతూ 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలను బడులకు పంపాలని పనులకు పంపడం నేరమన్నారు. ప్రభుత్వం బాలలకుకల్పించిన హక్కులు తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల విభాగ అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రంజిత్ కుమార్, విద్యా విభాగ అధ్యాపకులు డాక్టర్ గోవిందరెడ్డి, డాక్టర్ పార్ధసారథి, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొలతలు వద్దు: కడుపు నిండా ఆకలి తీర్చండి



ఎంఎల్ఏ తనిఖీ

శ్రీకాళహస్తి, నవంబర్ 20 ప్రభాతవార్త

నిరుపేదల కడుపు నింపటానికి వారి ఆకలి దప్పులను తీర్చటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'అన్నా క్యాంటిన్లను' అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరించారని ఇక్కడ నిరుపేదలకు కడుపు నిండా భోజనం పెట్టాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన ఏరియా ఆసుపత్రి రోడ్డులోని అన్నా క్యాంటిన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. అన్నం,సాంబారు,రసం, తాళింపులు రుచి చూసారు. ఈ క్యాంటిన్‌ను పర్యవేక్షిస్తున్న మాజీ కౌన్సిలర్ బషీర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రూ.5లకు ఎంత మోతాదులో భోజనం వడ్డిస్తున్నారనే అంశాలను వివరించారు. దానికి స్పందించిన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి ఈ పథకం నిరుపేదలకు తక్కువ రేట్లకు ఆకలి తీర్చటానికి ఏర్పాటు చేయబడింది. ఇక్కడ కొలతలు వద్దు-కడుపు నిండా భోజనం పెట్టాలని సూచించారు. శ్రీకాళహస్తిలో రెండు క్యాంటిన్లున్నాయని వారంలో రెండు రోజులు పర్యవేక్షిస్తామన్నారు. ఆయనతోపాటు మార్కెటింగ్ కమిటి చైర్మెన్‌రంగినేని చెంచయ్యనాయుడు, తొట్టంబేడు మండలఅధ్యక్షుడురావిళ్ళ మునిరాజానాయుడు,,మైనారిటి నాయకుడు జీలాని,సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## పరిరక్షణ సమితి సారథ్యంలో వనభోజనం

శ్రీకాళహస్తి, నవంబర్ 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వర పరిరక్షణ సమితి సారథ్యంలో గురువారం శ్రీ శుక బ్రహ్మాశ్రమం సారథ్యంలో కార్తీకమాసం సందర్భంగా వనభోజనం కార్యక్రమాలను నిర్వహించారు.సమితి అధ్యక్షులు అట్ల పురుషోత్తం గౌడ్ సారథ్యంలో వనభోజనం ఏర్పాటు చేసారు. కార్తీక మాసంలో నెల్లి చెట్టుకింద భోజనం ప్రాశస్త్యంగా చెబుతారు. ఈ నేపధ్యంలో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా వనభోజనం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సమితి చేపట్టిన సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సాధించిన ప్రగతిని వివరించారు.ఈ సందర్భంగా వనభోజనంను అందించారు.ఈ కార్యక్రమాల్లో అట్ల పురుషోత్తం, కార్యదర్శి బి.వెంకయ్య, ఆశ్రమ మేనేజర్ ఈశ్వర్, రమేష్,డాక్టర్ లక్ష్మీనారాయణ, శంకర్ కొండుగారి కృష్ణకుమార్ ఉదయగిరి మోహన్‌గౌడ్, పి.ఎం చంద్ర,భక్తవత్సలం,వి.సుబ్రమణ్యం, జే.దుర్గా ప్రసాద్, శైలజ, బి.రేణాకాదేవి, పరమేశ్వరయ్య,మునిసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## దామినేడులో పోషకాహార అవగాహన శిబిరం

–25మంది గర్భిణీలకు పోషకాహార కిట్లు పంపిణి



తిరుపతిరూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:

సామాజిక సమగ్ర గ్రామీణ అభివృద్ధి సంఘం (ఎస్ఐఆర్‌డిఎస్) ఆధ్వర్యంలో దామినేడులో పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, 25మంది గర్భిణీ మహిళలకు పోషకాహార కిట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ గర్భిణీలలో సరైన పోషకాహారం లేకపోతే తల్లి – శిశువుల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, ప్రొటీన్ వంటి పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎంపిహెచ్ఎస్ కృష్ణబాబు మాట్లాడుతూ గ్రామీణస్థాయిలో పోషకాహార లోపంపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రెగ్యులర్ హెల్త్ చెకప్, టీకాలు, జనని మొబైల్ సేవలు గురించి మహిళలకు సూచనలు ఇచ్చారు. డిఆర్‌డిస్ శేఖర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌డిఎస్ సంస్థ గత కొంతకాలంగా గ్రామాల్లో మహిళల ఆరోగ్యం, పిల్లల పోషణ, పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెట్లు నాటుదాం....పర్యావరణాన్ని కాపాడుదాం

తిరుపతిరూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:



చెట్లు నాటుదాం...పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అడపారెడ్డిపల్లెలో పర్యావరణ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణాలల్లో విద్యార్థులతో కలిసి వాలంటీర్లు చెట్లు నాటారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సబితా మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు చెట్లే ప్రాణాధారమని, ప్రతి ఇంటా, ప్రతి పాఠశాలలో కనీసం ఇక చెట్టునాటి భావితరాలకు హరితభూమి అందించడం మన బాధ్యత అని పిలుపునిచ్చారు. భూమిపై వేగంగా విస్తరిస్తూ వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్న విషసస్యమైన వయ్యారిభామ కలుపు మొక్క నిర్మూలనపై విద్యార్థులకు ఏ.డి.రిప్రజెంటేటివ్ డాక్టర్ నాగమణి అవగాహన కల్పించారు. ఈ మొక్క వల్ల నష్టాలు, మొక్క నిర్మూలన పద్ధతులను రైతుకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, గ్రాస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

నారాయణవనం, నవంబర్ 20 ప్రభాతవార్త :



జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేది నుంచి ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు గురువారం ఇప్పటి వరకు విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హెడ్‌మాస్టర్లు మనోహరి, సులోచన శ్రీనివాసులు, గ్రంథాలయ అధికారి జీవన్, విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

## నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన

హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్

చంద్రగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త:



నవజాత శిశువుల సంరక్షణపై తల్లిదండ్రులు అవగాహన చెందాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. స్థానిక రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశుమరణాలను తగ్గించమే లక్ష్యంగా నవజాత శిశువుల ఆరోగ్యం, సంరక్షణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో మొదటిసారి శిశుమరణాలను అరికట్టడం లక్ష్యంగా భారతదేశం 2014లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డ జీవించి సమాజాభివృద్ధికి దోహదపడే విధంగా శిశువులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం ప్రభుత్వం పోషన్ అభియాన్ పథకం ద్వారా అందరికీ పౌష్టికాహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ యుగంధర్, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ సౌమ్యప్రియ, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రేవతి, హౌస్ సర్జన్లు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ టాటాబాయి, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రమీల, నారాయణ రాజు, హెల్త్ అసిస్టెంట్లు సుబ్బలక్ష్మి, గిరిజ, శశిరేఖ, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అనుప్పల్లి విద్యార్థిని

రామచంద్రాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అనుప్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జె.పల్లవి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు హరికుమార్ తెలిపారు. గురువారం అనుప్పల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బుచ్చినాయుడు కండ్రిగ జడ్పీ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పల్లవి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 22 నుండి 24 వరకు కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి అండర్-14 పోటీలలో తలపడుతుందన్నారు. పల్లవిని పిడి శివకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పిల్లల్లో వున్న ప్రతిభను వెలికితీయండి..!

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవతి

రామచంద్రాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త:



పిల్లల్లో అంతర్గతంగా దాగివున్న ప్రతిభను అంగన్‌వాడీ కార్యకర్తలు వెలికితీయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవతి అన్నారు. గురువారం రాయలచెరువు సెక్టార్ పరిధిలోని కుప్పం బాదూరు, నెత్తకుప్పం, అనుప్పల్లి, పరమాల ఉన్నత పాఠశాలలో బేటీ బచావోచ బేటీ పడావో బాలల హక్కులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్వహిస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫోక్సో చట్టంపై మహిళలు అవగాహన కలిగివుండాలన్నారు, పిల్లల హక్కులు, వారి భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంజీవరెడ్డికి డాక్టరేట్ ప్రదానం



తిరుపతి విద్య, నవంబర్ 20 ప్రభాత వార్త:

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆచార్య అంజన్ బాబు,ఆచార్య రామ్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో రామిరెడ్డి సంజీవరెడ్డి జనరేషన్ ఆఫ్ బయో జియో డేటా బేస్ ఆన్ నాచురల్ రిసోర్సెస్ ఆఫ్ తిరుమల తిరుపతి ఫారెస్ట్ రీజియన్ యూజింగ్ రిమోట్ సెన్సింగ్ అండ్ స్పెషియల్ మైనింగ్ అండర్ జీఐఎస్ ఏ స్టడీ ఆన్ ఎకలాజికల్ మోడలింగ్ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీని పొందారు.ఇతను జాతీయ,అంతర్జాతీయ సదస్సులలో అనేక పరిశోధనా పత్రాలను సమర్పించారు.తిరుమల తిరుపతి దేవస్థానముల విద్యాసంస్థలలో గత 15 సంవత్సరాలు నుంచి కంప్యూటర్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి కి అధ్యాపకులు, మిత్రులు, గురువులు,కుటుంబ సభ్యులు అందరూ అభినందనలు తెలిపారు.

## రైతు సంక్షేమమే టిడిపి ధ్యేయం : శంకర్‌రెడ్డి

కేవీబీపురం, నవంబరు 20 ప్రభాతవార్త:



అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా మండలంలోని రైతన్నలకు లబ్ధి చేకూరుతుందని సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 7421 మంది రైతులకు రూ.5 కోట్ల 0.5 లక్షలు చెక్కు రూపంలో అందజేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం టీడీపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం 7 మండలాలను అభివృద్ధి దిశగా సంక్షేమ పథక పనులు గతం కంటే అభివృద్ధి దిశగా నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి అన్నదాత సుఖీభవ ప్రారంభ సభ ప్రధాని ఉపన్యాసాన్ని రైతాంగానికి వ్యవసాయశాఖ అధికారులు కేవీబీ పురంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన టీవీ ప్రదర్శనను వారు తిలకించారు. కార్యక్రమంలో యాదవ సంఘం కార్పొరేషన్ నరిసంహాయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్‌నాయుడు, రాష్ట్ర బీసీ సంఘం మునస్వామి యాదవ్,బుచ్చినాయుడు, ఏఎంసీ చైర్మన్ జ్యోతి సుధాకర్‌నాయుడు, నాగలాపురం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, చిన్నరవి, కేవీబీ పురం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రామాంజుల నాయుడు, జిల్లా రైతు విభాగం పార్లమెంట్ నాయకుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు సాధు, కూటమి నాయకులు తామస్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నాలి బాబుయాదవ్, గంగోటి రజిత, గోవర్ధన్, తెలుగుదేశం నాయకుడు దూడల మాధవరెడ్డి, కాళంగి రిజర్వాయర్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, మధు, గజేంద్ర, కేశవుల నాయుడు, ఎస్సీ సెల్ నాయకుడు బాబు, మోహన్,తిమ్మసముద్రంసర్పంచ్‌దొరబాబు,ఏడు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## సరస్వతీ ప్రతిభా పురస్కార్ అవార్డులు



గూడూరు, నవంబర్ 20 ప్రభాతవార్త: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ గూడూరు శాఖ ఆధ్వర్యంలో గూడూరులోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి అవార్డులు అందజేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఉత్తమ విద్యార్థి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు రైల్వే స్టేషన్ స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంత మంది ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి అవార్డులు ప్రధానం చేసినందుకు ఏబీవీపీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏబీవీపీ విద్యార్థుల సమస్యల పరిష్కారం మాత్రమే కాకుండా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి దోనర్‌గా ఏబీవీపీ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మన్నూరు మల్లికార్జున వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ సంఘటన మంత్రి సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు మనోజ్, వివిధ పాఠశాలల, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఏబీవీపీ గూడూరు నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంతకాల సేకరణతో చంద్రబాబుకు వణుకు : పాదర్తి



కోట, నవంబర్ 20 ప్రభాతవార్త: వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రికి వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ చూసి వణుకు పుట్టిందని రాష్ట్ర వైసీపీ పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి అన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం కోట మండలం పెదగోవిందుపల్లి గ్రామంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా వైసీపీ ప్రభుత్వం 17 వైద్య కళాశాలలను మంజూరు చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, విన్నమాల వెంకటాద్రి, వెంకురెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ



పెళ్లకూరు, నవంబర్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకరణ చేయడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణను ఒక ఉద్యమంలా చేపడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే పెళ్లకూరు మండలంలో ఉన్న ప్రతి ఒక్క పంచాయతీలోని వైయస్సార్సీపి కార్యకర్తలు గ్రామ గ్రామాన ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మరియు మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వారి ఆదేశాలతో గ్రామంలో ఉన్న వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగా గురువారం నాడు మండలంలోని నెలబల్లి పంచాయతీ నందు ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఎం కమలమ్మ కార్యకర్తలు నెలబల్లి బాలరాజు, కె.తిరుపాలు, జి.కర్రయ్య,ఎన్ వెంకట చలపతి, ఎన్ బాలరాజు నెలబల్లి ధర్మేంద్ర, ఎన్ లోకేష్ కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## సంఘమిత్ర సిబ్బందికి శిక్షణ

బాలాయపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త: మండల సమాఖ్య కార్యాలయంలో సంఘ మిత్ర ఈసీ సభ్యులు, విఓఏలకు వెలుగు ఏపిఎం కిరణ్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ మూడు రోజులు పాటు జరిగినట్టు, మూడవ రోజు ముగింపులో పలు ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు ఏపిఎం తెలిపారు.బాలాయపల్లి మండలాన్ని ప్రభుత్వం ఆదర్శ మండలంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆరోగ్యం, విద్య, సుస్థిర పాలన, నైపుణ్యాలు, వ్యవసాయం వంటి అంశాలను తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చినట్లు ఎపిఎం తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్లు చంగల రాయలు, రాజేశ్వరి, సంఘ బంధం అధ్యక్షురాలు రాజేశ్వరి, సి.సి. మాధవి, సురేఖ, వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 25న మెగా జాబ్ మేళా

వెంకటగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 25 తేదీన ఉదయం 8 గంటల నుంచి వెంకటగిరిలోని విస్వోదయ గవర్నమెంట్ డిగ్రీలో జరగబోయే జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అతిథులుగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హాజరవుతామని తెలిపారు, ఎమ్మెల్యే చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించారు. వెంకటగిరి నియోజకవర్గం లోని యువతి యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## కనీస వేతనం అమలు చేయాలి



వాకాడు, నవంబర్ 20 ప్రభాతవార్త: గ్రామ సహాయకులను కనీస వేతనాలు అమలు చేసి, అర్హులను విఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని మండల గ్రామ సహాయకులు తహసిల్దార్ సయ్యద్‌ఇక్బాల్‌కు మెమోరానడం అందించారు. గురువారం మండల తహసిల్దార్ కార్యాలయంలోని విఆర్‌ఏ సంఘం అధ్యక్షుడు కస్తూరయ్య ఆధ్వర్యంలో మండల గ్రామ సహాయకులు తహసిల్దార్‌ను కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌కు గ్రామ సహాయకులు విన్నపం ద్వారా తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సహాయకులను రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నామని, పనికి తగ్గ జీతంతో పాటు, డిఏలు కూడా ఇవ్వాలని తహసిల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు అధ్యక్ష కార్యదర్శులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

కోట, నవంబర్ 20 ప్రభాతవార్త : విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని సిడిపిఓ మునికుమారి అన్నారు. గురువారం స్థానిక ప్రగతి డిగ్రీ కళాశాలలో ఫ్రీ యూరిటెల్ కౌన్సిలింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన సిడిపిఓ మునికుమారి మాట్లాడుతూ మహిళలపై దాడులు జరుగుతున్నాయని, సమర్థవంతంగా ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కృష్ణమ్మ, ప్రగతి కళాశాల చైర్మన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు

కోట, నవంబర్ 20 ప్రభాతవార్త: మండలంలోని కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని పెదగోవిందుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఛైర్మన్‌గా ఐ.వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్‌గా పి.స్వాతిలను ఎన్నుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి దారా మస్తానయ్య ఆధ్వర్యంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్.పార్వతి ప్రవీణ అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి.ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు ఎంఇఓ మస్తానయ్య చెప్పారు.

## 24న కోటలో మెగా ఉచిత కంటి వైద్యశిబిరం

కోట, నవంబర్ 20 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీసాయి సంస్థాన్ బాబా మందిరం వద్ద ఈ నెల 24న ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించ నున్నట్లు ఎంవి రావు ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పవరపు లీలామోహన్‌కృష్ణ తెలిపారు. నెల్లూరుకు చెందిన వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులతో ఈ కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పలు ఆలయంలో హుండీ లెక్కింపు

గూడూరు, నవంబర్ 20 ప్రభాతవార్త: పట్టణంలోని వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్ స్వామి శివాలయం రెండు ఆలయాల్లో గురువారం ఆలయ ఇన్స్పెక్టర్ సుధీర్ బాబు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండి లెక్కింపు నిర్వహించగా ఒక లక్ష 11,546, వచ్చినట్లు వారు తెలిపారు. అదే విధంగా శివాలయం ఆలయంలో ఒక లక్ష పదివేల 270 వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఆలయ ఇఓ రవికృష్ణ, సిబ్బంది అశోక్, ఉషారాణి , సుమలత, అర్చకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



చిల్లకూరు, నవంబర్ 20 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన చిల్లకూరులోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను పెంచలకోన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ అభినందించారు. గురువారం వారి నివాసంలో 25.వేల రూపాయలు క్రీడా సామాగ్రిని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు పిఏసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రరెడ్డి, బీసీ సంఘం నాయకులు దాసరి రాంప్రసాద్ యాదవ్, బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్, పిడి శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజలాలకు హారతి ఇవ్వడం పూర్వజన్మ సుకృతం

**- సిఎం సతీమణి నారా భువనేశ్వరి**



కుప్పం, నవంబర్ 20 ప్రభాతవార్త: కృష్ణా నదీ జలాలకు హారతి ఇవ్వడం తన పూర్వ జన్మ సుకృతం అని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం స్థానిక డికెపల్లి చెరువు కృష్ణాజలాలతో నిండి మరువ పారడంతో నారా భువనమ్మ సంప్రదాయ రీతిలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య జలహారతి కార్యక్రమంను చేపట్టారు. సిఎం చంద్రబాబునాయుడు కుప్పం ప్రజలు, రైతుల కష్టాలు తీర్చేందుకై శ్రీశైలం నుంచి కుప్పానికి కృష్ణాజలాలు తెచ్చారన్నారు. కుప్పం ప్రజలు ఆనందంగా ఉండాలనేది సిఎం తపన అని పేర్కొంటూ ముఖ్యమంత్రికి కుప్పం ప్రజల తరపున నారా భువనమ్మ కృతజ్ఞతలు తెలిపారు. చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా నిలబడి భువనమ్మను స్వాగతం చెప్పారు. భారీ సంఖ్యలో ఈకార్యక్రమంకు మహిళలు హాజరయ్యారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, కమీషనర్ శ్రీనివాసరావు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్,గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, రాష్ట్ర కార్యదర్శి గోపినాథ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్,స్థానిక మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతికి గౌరవ స్వాగతం



రేణిగుంట నవంబర్ 20 ప్రభాతవార్త భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు బుధవారం రేణిగుంట విమానాశ్రయంలో అపూర్వ గౌరవ స్వాగతం లభించింది. వాయుసేన విమానంలో రేణిగుంట చేరుకున్న ఆమెకు విమానాశ్రయంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర ఎక్స్ అఫిషియో రెవిన్యూ ఎండోమెంట్ కార్యదర్శి హరి జవహర్లాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఐజి రాజకుమారి, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి ఎంపీ గురుమూర్తి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్‌రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రత్యేక వివిధ వాహనాల కాన్వాయ్ తో భారీ భద్రత నడుమ తిరుచానూరు బయలుదేరి వెళ్లారు.

## పల్లెల్లో ఆరోగ్యవాతావరణం కల్పించాలి



డక్కిలి,నవంబరు 20 ప్రభాతవార్త: పల్లెల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు చేయాల్సిన భాద్యత గ్రీన్ అంబాసిడర్లు దేనని డక్కిలి ఎంపీడీవో రవీంద్రబాబు తెలిపారు.మండలంలోని డి.వడ్డిపల్లి గ్రామంలో గురువారం పర్యటించి గ్రీన్‌అంబాసిడర్లు, ప్రజలకు పలు సూచనలు ఇచ్చారు.ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డి.వడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మండలంలోని గ్రీన్‌అంబాసిడర్లుకు ఒక రోజు పాటు పల్లెల్లో పచ్చదనం, పరిశుభ్రత అనే అంశంపై శిక్షణా కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈశిక్షణా కార్యక్రమానికి గ్రీన్ అంబాసిడర్లుతో పాటు సచివాలయాల కార్యదర్శులు పాల్గొనాలని తెలిపారు. చెత్తనుండి సంపద కేంద్రాలు పూర్తిగా వినియోగంలోకి తేవడంతో పాటు పంచాయితీలకు ఆదాయవనరుగా మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

## బాధితులకు నగదు సాయం

నాయుడుపేట రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:పట్టణంలోని లోతువానిగుంట కాలనీలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన ఘటన బాధితురాలు యానాది సుబ్బమ్మకు వైసీపీ నాయకులు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. వైసీపీ నాయకులు కౌన్సిలర్ కలగంద సుమ తన భర్త, పట్టణ వైసీపీ యువ నాయకులు కలగంద సునీల్ చేతులు మీదుగా రూ.30 వేలు ఆర్థిక సమాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సునీల్‌తో పాటు ప్రశాంత్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తక పఠనం అవసరం



సూళ్లూరుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త: విద్యార్థులు భవిష్యత్ లో తమ మేథస్సును పదును పెట్టుకోవాలంటే పుస్తక పఠనం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని స్థానిక గ్రంథాలయాధికారి శ్రీనివాసులు సూచించారు. గురువారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా గత వారంరోజుల నుంచి వివిధ కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాల్లో వివిధ పుస్తకాలు ఉన్నాయని, ఒక గంట సమయం కేటాయించి ప్రతినిత్యం గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేస్తే జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు మంచి ఫలితాలు వస్తాయని జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ చెప్పారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసులు, గ్రంథాలయ సిబ్బంది వంకా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి



సూళ్లూరుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు స్థానికంగా ఉన్న అధికారులు, ప్రజలు దృష్టి సారించాలని ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల మీట్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో మురుగు చేరి అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న పనులను సమావేశంలో వివరించారు. ఎంపిడిఓ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఓజిలి హైవేపై రోడ్డు ప్రమాదం

ఓజిలి, నవంబర్ 20 ప్రభాతవార్త: ఓజిలి మండలం రాచపాలెం వద్ద గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు నుంచి కర్ణాటక వైపు భారీ వాహనాన్ని తీసుకెళుతున్న టర్బో లారీ పక్కనున్న కాలువలోకి దూసుకెళ్లింది. లారీని క్రాస్ చేస్తున్న కారు రావడంతో దాన్ని తప్పించబోయి ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

## నూతన యూనిట్ నియామకం



నాయుడుపేట రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయుడుపేట తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని తిరుపతి జిల్లా అడహక్ కమిటీ ఛైర్మన్ ఆదేశాలతో నూతనంగా ఎన్నుకున్నారు. గురువారం నాయుడుపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఎలక్షన్ అధికారి ఎస్‌వి శ్రావణ్ కుమార్, అబ్జర్వర్ లలిత్‌కుమార్‌లు నాయుడుపేట యూనిట్ నూతన కార్యవర్గాన్ని నియమించారు. నాయుడుపేట తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులుగా కె.ఆనందకుమార్, సెక్రటరీగా వివి శ్రావణ్‌కుమార్, ట్రెజరర్‌గా కౌశిక్, ఉమెన్ జాయింట్ సెక్రటరీగా మేరీ సుకన్య, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఆర్‌కె మంజుల, ఇతర జాయింట్ సెక్రటరీలుగా సరిత, సంజీవయ్య, బాలకోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా రాజేష్, సయ్యద్‌బాబు, అనిల్‌కుమార్‌లు ఎన్నికైనట్లు నాయుడుపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.ఆనంద్‌కుమార్ తెలియజేశారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

శ్రీసిటీ (తడ), నవంబర్ 20 ప్రభాతవార్త: అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల ద్వారా కూటమి ప్రభుత్వం రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తడ మండల బిజెపి అధ్యక్షులు చిల్లకూరు తేజరెడ్డి పేర్కొన్నారు. కూటమి ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఇది రైతు ప్రభుత్వం చిల్లకూరు తేజ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం : మాజీ ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజా ఉద్యమం తప్పదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిలివేటి సంజీవయ్య హెచ్చరించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని గణపతినగర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నేతలు మీజూరు రామకృష్ణారెడ్డి, కృపాకర్‌రెడ్డి, స్వామిరెడ్డి, పోలూరు పద్మ, పముజుల విజయ లక్ష్మి, అయితా శ్రీధర్, అలవల సురేష్, తుపాకుల ప్రసాద్, జయకుమార్‌రెడ్డి, భగవాన్‌దాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం చేసిన జిఎం




దొరవారిసత్రం, నవంబర్ 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని నేలపట్టు పక్షుల కేంద్రం ముందు మాంబట్టలో ఉన్నటువంటి కాఫీ కంపెనీ వారి సహకారంతో పర్యాటకుల దాహం తీర్చేందుకు ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాఫీ కంపెనీ డైరెక్టర్ రవి, డిఎఫ్ఓ హారిక, ఫారెస్ట్ ఆఫీసర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే



వెంకటగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కోసం కిడ్నీ డయాలిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. గుండెపోటు వచ్చిన వారికి 50 వేల రూపాయల విలువ కలిగిన ఇంజక్షన్ ను ఉచితంగా వేస్తున్నట్లు తెలిపారు. పేదలకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండే చికిత్స అందిస్తారని చెప్పారు. ఆస్పత్రి ఇన్చార్జి డాక్టర్‌గా ఎక్కడికైనా వెళ్లేటప్పుడు తాళాలు సిబ్బంది ఇచ్చి పోవాలని ఆయన ఇవ్వకుండా పోవడం బాధాకరమన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ పట్టణ అధ్యక్షులు ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



వెంకటగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వెంకటగిరి మహాత్మా గాంధీ శాఖ గ్రంథాలయంలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ-విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం మరియు క్రీడా పోటీలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి విశ్రాంత ఎంఈఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ రామాంజనేయులు, జడ్పీ ఉన్నత ప్రధానోపాధ్యాయులు రాధా, ఆర్వీఎం వల్లభ, శ్రీచైతన్య స్కూల్ ఉపాధ్యా యులు వెంకటేష్, ఉపాధ్యాయులు గుర్రాల రమేష్, ఎంపీస్ స్కూల్ రాణిపేట ఉపాధ్యాయులు విజయలక్ష్మి, దేవేందర్, సీనియర్ పాఠకులు రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సత్యనారాయణ, రాజమణి అలాగే గ్రంథాలయ సహాయ అధికారి లీలావతి పాల్గొన్నారు. ప్రధాన అతిథులు విద్యార్థులకు ఉపయుక్తమైన సలహాలు, మార్గదర్శకాలు, ప్రేరణాత్మక సందేశాలను అందించారు. వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థినీ- విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథుల చేతులమీదుగా అందజేశారు.

## బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు : సిడిపివో

వెంకటగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త: బాల్య వివాహాలు చేస్తే చట్టరీ చర్యలు తీసుకుంటారని సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా గురుకుల పాఠశాలలో హక్కులపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండితేనే వివాహం చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని కోరారు. శక్తి యాప్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. సమావేశంలో సూపర్వైజర్ వినీషా, ఉపాధ్యాయులు టాటా ట్రస్ట్ వారు పాల్గొన్నారు.

## సాయిసుధ ఆస్పత్రిలో ఎముకల సాంద్రత పరీక్షలు

తిరుపతిహెల్త్,నవంబర్ 20ప్రభాతవార్త: తీసుకునే ఆహారం, వయసురీత్యా వచ్చే మోకాలినొప్పులు, సమస్యలపై ప్రతి ఒక్కరూ ఎముకల సాంద్రత పరీక్షలు చేయించుకోవాలని ఆర్థోఫెడిక్ వైద్యుడు, సాయిసుధ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత డాక్టర్ బి.సుకుమార్ సూచించారు. ఎముకల సాంద్రతపరీక్షలు ప్రతి మూడునెలలకోసారి వైద్యులను కలిసి పరీక్షించుకుంటూ అవసరమైన ఆహారం ,జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గురువారం రెడ్డిరెడ్డికాలనీలోని సాయిసుధామల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో ఉచిత బిఎండి వైద్యపరీక్షలు జరిగాయి. భారీగా సీనియర్ సిటిజన్స్, కీళ్లనొప్పుల బాధితులు పాల్గొని ఉచిత వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎముకల సాంద్రత గురించి డాక్టర్ సుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సుబ్బానాయుడు, డాక్టర్ వినయకుమార్, డాక్టర్ హిమబిందు, ఫిజియోథెరిస్టు డాక్టర్ సునీత, సుజాత, మహేశ్, శీను,హేమంత్, గౌతమ్,ప్రవీణ్, సిబ్బంది సంధ్య, లత, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, నవంబర్ 20 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవు తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు గురువారం లక్ష రూపాయలను విరాళంగా అందజే శారు. ఈమేరకు గుంటూరుకు చెందిన పెద్ది శ్రీధర్ అనే భక్తుడు నిత్యాన్నదానం పథకంకు 1,00,216 రూపాయలను విరాళంగా అందజేశారు. దాత కుటుంబ సభ్యులతో కలసి విరాళ మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## సోలార్ విద్యుత్‌కు ప్రోత్సాహం

**-శాంతిపురం మండలంలో సోలార్ పార్కు పనులు వేగవంతం -ఏపిఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



తిరుపతిరూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పం పరిధిలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు ఏపిఎస్పీడిసిఎల్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. గురువారం శాంతిపురం మండలం అబకలదొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్సీ,ఎస్టీ రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్‌ను బల్లా వద్ద నిర్మాణ దశలో వున్న 22/11 కెవి సబ్ స్టేషన్‌ను అదే ప్రాంతంలో పిఎం-కుసుమ్ పథకం కింద చేపడుతున్న 4.9 మెగావాట్ల సోలార్ ప్లాంట్ పనులను సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ఐటి) ఆయూబ్‌ఖాన్, చిత్తూరు సర్కిల్ ఎస్ఇ ఇస్మాయిల్ అహ్మద్‌లతో కలిసి సిఎండి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ అబకలదొడ్డి గ్రామంలోని సోలార్ వినియోగదారులు శ్రీరాములు, పద్మావతి, వెంకటమునిలతో సోలార్ సిస్టమ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలపై మరింత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ ఫ్యానెళ్ల ద్వారా రోజుకు 8యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీని ద్వారా వినియోగదారులు విద్యుత్ బిల్లును గణనీయంగా ఆధా చేసుకోవచ్చునని తెలిపారు.బల్లా వద్ద సాగుతున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులను సిఎండి పరిశీలించి, పనులు త్వరగా పూర్తి చేసి, ప్రారంభించాలంటూ ఆదేశించారు. అనంతరం పిఎం- కుసుమ్ పథకం కింద ఏర్పాటులో ఉన్న సోలార్ ప్లాంట్ పనులను పరిశీలించి, వాటిని వేగవంతం చేయాలని సూచించారు.

## కళాకారులను ఆదుకుంటాం: ఎంఎల్ఏ బొజ్జల



శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని పలు హస్తకళల కారులను ఆదుకొనుటకు ఎపిటూరిజం సమీపంలో ఉన్న హస్తకళల అభివృద్ధి సముదాయంలో 'కలంకారి కారిడార్ ఏర్పాటు చేసి కళాకారులను ఆదుకుంటా మని, స్వయం ఉపాధికి అవకాశం కల్పిస్తామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తిలో ప్రపంచ ప్రసిద్ది చెందిన కలంకారి, దారుశిల్పుల కళాఖండాలు రూపొందించి అవార్డులు అందుకుంటున్నారన్నారు. అయితే ఇక్కడ కోట్లు వెచ్చించి నిర్మించిన సముదాయంలో ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్నాయని వాటిని గురువారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తన సహచరులతో కలసి పరిశీలించారు. ఏళ్ళ తరబడి సముదాయం బూజు పట్టి అస్తవ్యస్తంగా ఉండటాన్ని గుర్తించి అధికారుల తీరుపై మండిపడ్డారు.నాలుగు సంవత్సరాలుగా మూతపడితే ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదని నిలదీశారు. ఇక్కడ ఇన్‌చార్జిపై చుర్రుబుర్రులాడారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని హస్తకళలను ఒకే చోట చేర్చి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. ఇక్కడ కార్పొరేట్ పద్దతిలో ఆకర్షణీయంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి వివరించారు. ఈ పరిశీలనలో రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ళ మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.



తిరుచానూరులో విద్యుత్ దీపాలకరణ